

# పుస్తక పరిచయం




***కవి, విమర్శకులు అఫ్సర్*** – కవి, కథకుడు, విమర్శకుడు వంశీకృష్ణ లు సంయుక్తంగా రూపొందించిన విలక్షణమైన కవితా సంకలనం ఇది. ‘విలక్షణమైన ‘ అంటే సంకలనకర్తలు ముందు మాటలో చెప్పినట్లు ‘ ఇది కవిత్వంలో సందర్భాల సంకలనం. ఏ సందర్భంలో ఏ కవి ఎలా స్పందించాడు, ఏ చైతన్యంతో స్పందించాడు, తద్వారా కవిత్వ నిర్మాణంలో, వినిర్మాణంలో , లేదా సంతులిత సమాజం వినిర్మాణంలో , నిర్మాణాలలో ఎలాంటి పాత్ర వహించాడు అనేది రికార్డు చేసే సంకలనం మాత్రమే. ఇలా ఎంపిక చేయడం ద్వారా కవిత్వంలో పాతుకుపోయిన భావజాల మొనాటనీని ఛేధించడానికి ఒక ప్రయత్నం యిది‘ . గ్లోబలీకరణ వాయు వేగాన్ని మించిపోయిన గత దశాబ్దంలో వెలువడిన కవితల్లో దాదాపు 200 కవితలని ఎంపికచేసి ‘అనేక‘ రూపంలో మనముందుకి తెచ్చారు. సంకలనకర్తలు చెప్పినట్లే కవితలలోని స్పందనను బట్టి వీటిని ‘అక్షరం‘,‘ ‘అనుభవం‘,‘ అస్తిత్వం‘ ,‘ అలజడి‘ ,‘ ఆందోళన‘, ‘అతడు-ఆమె‘ ‘ఆవలితీరం‘,‘అనంతరం‘ అనే అధ్యాయాలుగా విభజించారు. వేలాది కవితల్లోంచి కొన్నింటిని ఎన్నుకోవడమే ఒక శ్రమ ఐతే, వాటిని విశ్లేషించి వర్గీకరించడం అంటే ప్రతి కవితలోని ఆత్మనీ ఎంతో సూక్ష్మంగా పరిశీలించాలి. ఈ బృహత్తృణాళికని ఫలవంతం చేయడంలో సంకలన కర్తలు పూర్తి విజయాన్ని సాధించారు. కవితా ప్రియులకి సంకలనం విందుభోజనం లాంటిది. పదేళ్ళ వ్యవధిలో, వివిధ స్పందనలని ప్రతిబింబించే కవితలు కాబట్టి వస్తు వైవిధ్యం కూడా చాలా విశాలంగా ఉంది. అన్ని మాధ్యమాలనుంచి కవితలు సేకరించారు కాబట్టి అంతర్జాలంలో ప్రచురితమైన కవితలు కూడా ఇందులో చోటుచేసుకోవడం ఒక శుభ పరిణామం. ‘ప్రపంచీకరణ నీడలో పదేళ్ళు‘ శీర్షికతో సంకలన కర్తలు వ్రాసిన ముందుమాట సైద్ధాంతిక వ్యాసంలా, ఆలోచింపచేసేలా ఉంది. ఈ పదేళ్ళలో ఉత్తరాంధ్ర, తెలంగాణా కవులతో పోలిస్తే కోస్తా ఆంధ్రా కవులు ఏ కారణంతో వెనకబడి పోయారో కూడా వివరించారు. .. ఈ విశేష సంకలనం కోసం కృషి చేసిన సంకలన కర్తలని, ప్రచురణ కర్తలనీ అభినందించి తీరాలి.

***

**_Published by:_**

**_Palapitta Books_**
**_Flat No. 3, MIG - II_**
**_Block - 6, A.P.H.B_**
**_Baghlingampally_**
**_HYDERABAD – 500 044_**
**_Phone: 2767 8430_**
**_Available: At all book stores in AP_**




*షిరిడి సాయి భక్తులకి ఈ గ్రంధం వెలలేని కానుక.* 200 పైగా పేజీలలో దాదాపు 500 పైగా నిలువెత్తు కలర్ ఫోటోలతో కూర్చిన గ్రంధం ఇది. సాయిబాబాని వివిధ కోణాల్లో, వివిధ సమయాల్లో, వివిధ అలంకరణల్లో ప్రత్యేక అనుమతితో తీసిన బహువర్ణ ఛాయాచిత్రాలు, ప్రత్యక్షంగా సాయిబాబాని దర్శిస్తున్న అనుభూతిని కలిగిస్తాయి. ప్రతి పేజీలోనూ షిరిడీసాయి సూక్తులని ఇంగ్లీషులో ముద్రించారు. అలానే షిరిడిసాయి దేవాలయం గురించిన క్లుప్తపరిచయం, సాయిబాబా వాడిన అలనాటి వస్తువుల ఛాయా చిత్రాలు కూడా ఇందులో చోటుచేసుకున్నాయి. ఎన్నో ఏళ్ళు శ్రమించి, ప్రత్యేక అనుమతులు తీసుకుని, ప్రత్యేక కెమేరాలతో తీసిన వేలాది ఫోటోలనుంచి జీవత్వం ఉట్టిపడే అయిదువందల చిత్రాలని ఎంపికచేశారు. వర్ణచిత్రాల ముద్రణ, ఈ గ్రంధాన్ని అలంకరించిన తీరు అంతర్జాతీయ ప్రమాణాలకి ఏమాత్రం తీసిపోవడం లేదు. విద్యాధికులు, ప్రముఖ జర్నలిస్టు, సాయి భక్తులు ఐన డా. కుమార్ అన్నవరపు, శ్రీమతి రాజేశ్వరి అన్నవరపు గార్లు చేసిన కృషి ఈ గ్రంధంలోని ప్రతి పుటలోనూ కనిపిస్తుంది. షిరిడి సాయి భక్తులు కలకాలం దాచుకుని, అనునిత్యం పూజించదగ్గ ఈ విలువైన గ్రంధం వెల 'అమూల్యం' అని పేర్కొనడంలో కుమార్ అన్నవరపు గారి సేవాదృక్పథం విస్పష్టంగా తెలుస్తోంది. పరిమితమైన కాపీలు మాత్రమే ముద్రించబడిన ఈ విశిష్ట వర్ణ ఛాయాచిత్ర గ్రంధం కావాలనుకున్న వారు సూటిగా ప్రచురణకర్తలని సంప్రదించవలసిందిగా పేర్కొన్నారు.

***

***For copies:***

**Vidya Graphics Pvt.Ltd**
**Plot# 4, Behind Metro**
**Kukatpally , Hyderabad - 500 072**

**www.humanlifefoundation.in**
**www.saividyafoundation.com**
**www.vidyamagazine.com**

ఈ శీర్షికలో తమ పుస్తక పరిచయాలు ప్రచురింపబడాలనుకునే వారు, తమ పుస్తకాలు ఒక్కొక్క కాపీని క్రింది ఎడ్రసుకి మెయిల్ చెయ్యవలసిందిగా 'కౌముది' విజ్ఞప్తి చేస్తోంది.

**Editor,**
**KOUMUDI(Web Monthly)**
**4251 - Escudo Ct**
**Dublin -  CA 94568,USA**